1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 42 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 12 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 42 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 12 February 2026 PAGES : 8 PRICE : 3/-

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి



ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం

ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని,

సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం

కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి,

స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయని వెల్లడి

విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 11)**
రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు**

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా

-మిగతా 2లో

# దేశ ప్రయోజనాలను మోదీ తాకట్టు పెట్టారు

మున్సిపల్ ఎన్నికలు.. లాల్‌గాడి మలక్‌పేటలో ఉద్రిక్తత

రిలయన్స్ దూకుడు.. సదరన్ హెల్త్ ఫుడ్స్ కొనుగోలు

అర్జున్ తెందుల్కర్ వివాహం.. ప్రధాని మోదీకి ఆహ్వానం




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 11)**
భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. ఈ ఒప్పందం భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని, మోదీ ప్రభుత్వ ద్రోహాన్ని బయట పెట్టిందని విమర్శించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని 'బలవంతంగా లొంగిపోవడమే' అంటూ మంగళవారం 'ఎక్స్' వేదికగా ఖర్గే పోస్టు పెట్టారు. 'వాణిజ్య ఒప్పందం విషయంలో మోదీ ప్రభుత్వం దేశ వ్యూహాత్మక ప్రయోజనాలను పణంగా పెట్టింది. మధ్యంతర వాణిజ్య ఒప్పందంలోని నిజాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. 25 శాతం అదనపు సుంకాలు తగ్గించేందుకు రష్యా నుంచి ఇంధనం కొనుగోలు ఆపడానికి భారత్ అంగీకరించినట్లు శ్వేతసౌధం ప్రకటన స్పష్టం చేస్తోంది. చరిత్రలో

-మిగతా 2లో

# సభలో అంతకుమించి లేరుగా!

## వైసీపీ సభ్యులపై స్పీకర్ అయ్యన్న సరదా వ్యాఖ్య

గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగించిన వైసీపీ ఎమ్మెల్యేలు

ప్రసంగం కొనసాగుతుండగానే జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేల వాకౌట్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 11)**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లాబీలో శాసన సభ సభాపతి అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సభ్యులు సభకు హాజరయ్యారు. కానీ ఆయన ప్రసంగం కొనసాగుతుండగా నిరసన తెలిపి వెళ్లిపోయారు. దీనిపై స్పీకర్ సరదాగా స్పందించారు.ఈరోజు 11వ తేదీన 11 మంది సభ్యులు 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారని అన్నారు. సభ్యులు గవర్నర్ ప్రసంగం సమయంలో అంతకుమించి లేరుగా

-మిగతా 2లో

# మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ...

## స్పందించిన కందుల దుర్గేశ్

ఎవరో ఉద్దేశపూర్వకంగా రాసి ఉంటారని మంత్రి అనుమానం

తన కుటుంబం ఆందోళన చెందుతోందన్న కందుల దుర్గేశ్

శాఖాపరంగా, వ్యక్తిగతంగా ఎక్కడా తప్పు చేయలేదన్న మంత్రి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 11)**
మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు లేఖపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. ఈ బెదిరింపు లేఖతో తన కుటుంబం ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. మావోయిస్టులు బెదిరింపు లేఖ రాసేంత ఏమీ లేదని అన్నారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా ఈ లేఖ రాసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

-మిగతా 2లో

# వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి: మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన

చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం

వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన



హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 11)**
వైసీపీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగిస్తుండగా 11 నిమిషాల పాటు

-మిగతా 2లో

# పాత గణాంకాలతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి: అచ్చెన్నాయుడు

వైసీపీది తప్పుడు ప్రచారం చేస్తోందంటూ అచ్చెన్నాయుడు ఫైర్

జగన్ పాలనలో రైతు కుటుంబం సగటు అప్పు రూ. 2.45 లక్షలకు చేరిందని విమర్శ

రైతు ఆత్మహత్యల్లో గత పాలనలో ఏపీ టాప్-3లో ఉందని ఆరోపణ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 11)**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు 2018-19 నాటి పాత గణాంకాలను చూపిస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.

-మిగతా 2లో

ప్రథమ వర్ధంతి



కీ॥శే॥ శ్రీమతి కడియాల లక్ష్మీకాంతమ్మ గారు.

For the world, she is our mother.
For us, our mother is the world.
miss you
Amma

కడియాల రామమోహనరావు
మరియు కుటుంబ సభ్యులు

ప్రథమ వర్ధంతి : 12-02-2026, 12.30 PM
ప్లాట్ నెంబర్ : 112 , శివం ఎంక్లేవ్, సుల్తానాబాద్, తెనాలి.

## పత్తి మొక్కలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 11)
మండలంలోని గణపవరం, ఎండురివారి పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ పంట నమోదు కు చివరి తేదీ అని తెలిపారు. కావున రైతులు అందరు రబీ సీజన్‌లో పంటనమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ సారి రైతులే యాప్‌ను ప్లే స్టోర్ నందు డౌన్లోడ్ చేసుకొని రైతు లాగిన్‌లో లాగిన్ అయ్యి రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు. రైతులందరు కూడా రైతు ఐడి, (భూ ఆధార్) తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాల జీవనాడి –రైతు ఐడి, అని తెలియచేసారు, అదే విధంగా గ్రామంలోని పత్తి, మినుము పంటలను సందర్శించి, పంటలోని తెగుళ్ళు, పురుగులు వాటి ప్రభావం పై ఎటువంటి చర్యలు, జాగర్తలు తీసుకోవాలో రైతులకు తెలియచేసారు. అదే విధంగా పత్తిలో రసం పీల్చు పురుగులు, తెల్ల దోమ, పెను బంకా మరియు పచదోమ పురుగులుఉద్రుతి కనిపించంచటం జరిగింది, రసం పిలుచు పురుగు నివారణకు కాన్ఫిడర్, ఫ్రైడ్ లేదా ఉలాల మందులను పిచికారి చేసుకోవాలని అని సూచించరు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామం పెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులు చిన్న మస్తాన్, నాయక్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాలి

### బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీ కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 11)
పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా మార్కాపురం జిల్లా కేంద్రంలోని మార్కాపురం పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ భారతీయ జన సంఘ పార్టీ పూర్వ అధ్యక్షులు బిజెపి పార్టీ సిద్ధాంతమైన ఏకాత్మ మానవతావాదం అంత్యోదయను ప్రవచించిన దీన దయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలు కొనసాగిస్తామని వారు అడుగుజాడల్లో కార్యకర్తలు అందరూ ఆశయాల కోసం పనిచేయాలని అంత్యోదయ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతంలో పేదవారికి పథకాలు చేరే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, శ్రీకాంత్, సుబ్బారావు, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ కిరణ్, జి సతీష్, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగరాజు, రమేషు, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంట్ల గ్రామానికి రూ.2 కోట్ల తారు రోడ్డు పనులకు శంకుస్థాపన

### అభివృద్ధి దిశగా మరో ముందడుగు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 11)
దోర్నాల మండలం, కర్నూల్– గుంటూరు ప్రధాన రహదారి నుండి నల్లగుంట్ల గ్రామానికి 3.4 కిలోమీటర్ల మేర రూ.2 కోట్ల నిధులతో తారు రోడ్డు నిర్మాణ పనులకు యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్యా సదుపాయాల విస్తరణపై దృష్టి సారించిందని తెలిపారు. నల్లగుంట్ల గ్రామానికి అవసరమైన అంతర్గత రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాల కోసం కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టీడీపీ అధ్యక్షులు షేక్ మాబు, సొసైటీ చైర్మన్ బట్టు సుధాకర్‌రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు వల్లభనేని కాశయ్య, మండల కూటమి నాయకులు, నల్లగుంట్ల గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మొదటిపేజీ తరువాయి**

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి

సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

**కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్**

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## దేశ ప్రయోజనాలను మోదీ తాకట్టు పెట్టారు

తొలిసారిగా భారత వ్యవసాయ మార్కెట్‌లో విదేశీ ఉత్పత్తులకూ కేంద్రం ద్వారాలు తెరిచింది. ఇది దేశ రైతులను మోసం చేయడమే. మోదీ నిర్ణయంతో ఇక్కడి పాడి రైతులు నష్టపోతారు. జౌళి రంగం దెబ్బతింటుంది. వాణిజ్య ఒప్పందం విషయంలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయం ఇదేనా' అని ఖర్గే దుయ్యబట్టారు.

# సభలో అంతకుమించి లేరుగా!

### వైసీపీ సభ్యులపై స్పీకర్ అయ్యన్న సరదా వ్యాఖ్య

అని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. సభ్యులు సభా సంప్రదాయాలు పాటించాలని హితవు పలికారు. కాగా, ఈరోజు అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ జగన్ సహా వైసీపీ సభ్యులు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగానికి పదేపదే ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మెడికల్ కాలేజీల్లో పీపీపీ పద్ధతిని రద్దు చేయాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని నినాదాలు చేశారు. ఆ తర్వాత కొన్ని నిమిషాలకే వైసీపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ...

## స్పందించిన కందుల దుర్గేశ్

తన పర్యాటక శాఖ చాలా చిన్నదని గుర్తు చేశారు.
వ్యక్తిగతంగా, శాఖాపరంగానూ తాము ఎక్కడా తప్పు చేయలేదని మంత్రి పేర్కొన్నారు. అందుకే ఎవరో కావాలని లేఖలు రాసినట్లుగా అర్థమవుతోందని పేర్కొన్నారు. తనకు వచ్చిన బెదిరింపు లేఖలపై విచారణ కొనసాగుతోందని అన్నారు. కాగా, కందుల దుర్గేశ్ సహా నలుగురు ఏపీ మంత్రులకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ వచ్చిన విషయం తెలిసిందే. అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, కొల్లు రవీంద్రలకు కూడా బెదిరింపు లేఖలు వచ్చాయి.

## వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి: మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన


నిరసన తెలిపి వాకౌట్ చేశారు.అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు.అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

## పాత గణాంకాలతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి: అచ్చెన్నాయుడు

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలోనే రాష్ట్ర రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని తెలిపారు.
ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, "2019–24 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో రైతు కుటుంబం సగటు అప్పు రూ. 2.45 లక్షలకు చేరింది. దీంతో దేశంలోనే అత్యధిక రైతు రుణాలున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. అంతేకాకుండా, ఎన్సీఆర్బీ లెక్కల ప్రకారం గత ఐదేళ్లలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం నిరంతరం టాప్–3లోనే ఉంది. ఈ వాస్తవాలను కప్పిపుచ్చి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది" అని విమర్శించారు.కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో పీఎం–ప్రణామ్ పథకం కింద రూ. 216 కోట్లు, 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' కింద రూ. 695 కోట్లు సాధించారని తెలిపారు. కొబ్బరి రైతులను ఆదుకునేందుకు రూ. 200 కోట్లతో ప్రాసెసింగ్ పార్కులు, కర్ణాటక తరహాలో ఆధునిక మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను ధ్వంసం చేసిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ వ్యవసాయాన్ని పండగలా మారుస్తామని, 'అన్నదాత సుఖీభవ' నినాదంతో ప్రతి రైతుకు భరోసా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు.

## విశ్వబ్రాహ్మణ మొదట ఆత్మీయ సమావేశం, శిక్షణ తరగతులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)
ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మాచార్యులు అధ్యక్షతన మొదటి ఆత్మీయ సమావేశం, శిక్షణా తరగతులు ఒంగోలు సప్త నాగమాత దేవాలయ ప్రాంగణమున నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు విశ్లేషించిన ఉపాధ్యాయులు డాక్టర్ గోనుగుంట నాగేశ్వరశర్మ గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ ఫణిదపు బ్రహ్మయ్యాచార్యులు, గౌరవాధ్యక్షులు బ్రహ్మశ్రీ గోనుగుంట మోహన కృష్ణశాస్త్రి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ గౌరీ శంకర్, కోశాధికారి బ్రహ్మశ్రీ నూతక్కి శివకృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆకుమల్ల మోహన్‌రావు, కార్యాలయ కార్యదర్శి బ్రహ్మశ్రీ పాలెపు వెంకటేశ్వరశర్మ, ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ వడ్లమాను సుబ్రమణ్యాచార్యులు, సహాయ కోశాధికారి బ్రహ్మశ్రీ కోవూరి జగదీశ్వరాచార్యులు, బ్రహ్మశ్రీ కందేపు సుబ్రహ్మణ్యాచార్యులు, ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ సామంతపూడి వీరబ్రహ్మాచార్యులు, ఇటీవల కాలంలో డాక్టరేట్ పట్టాపొందిన వారికి బ్రహ్మశ్రీ అత్తలూరి బాల శంకర్‌శాస్త్రి, డాక్టర్ బ్రహ్మశ్రీ గోనుగుంట నాగేశ్వరశర్మ, డాక్టర్ బ్రహ్మశ్రీ తియ్యబిండి కళ్యాణ్ కుమార్ ఆచార్యులు, తదితర పురోహిత వాస్తు జ్యోతిష్య పండితులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 11)
మండలంలోని కొత్తపాలెం జెడ్ మేకపాడు గ్రామాలలో బుధవారం వ్యవసాయ అధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో పంట వేసిన రైతులందరూ అన్ని ల్యాండ్ పార్సెల్ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కంది పంట కొనుగోలు కేంద్రాలలో అమ్ము కొనుటకు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకం ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నచో ఒక యూనిక్ నెంబర్ వస్తుందని తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖలో అన్ని పథకాలు అర్హులవుతారని తెలిపారు. రైతులకు అద్దె కావలసిన యంత్రాలను ఊబరైజేషన్ ఆఫ్ ఫార్మా మేషనరీ అనే యాప్‌లో నమోదు చేసుకున్న చొ రైతులకు అద్దెకు వ్యవసాయంత్రాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సుధీర్, వ్యవసాయ సహాయకులు ఎం కిషోర్, కే స్వర్ణ, కే మధు, రైతులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెకు యూటీఎఫ్ మద్దతు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 11)
కేంద్రం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్మికులు, ఉద్యోగులు, రైతులు, రైతు కూలీలను, అసంఘటీత రంగ కార్మికులు ను ఇబ్బందులకు గురిచేస్తున్నందున రేపు దేశావ్యాప్తంగా జరిగే సమ్మెకు యూటీఎఫ్ మద్దత్తు తెలియజేస్తుందని మాజీ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వర రెడ్డి ప్రకటించారు. యూటీఎఫ్ కార్యాలయంలో డాక్టర్ మొర్రి పిచ్చయ్య జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుచూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దు చేసి కార్పొరేట్ లకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లను ఏర్పాటు చెయ్యడం గర్హనీయం అన్నారు. దేశంలో బ్యాంకుల ప్రైవేటీకరణంకు వ్యతిరేకంగా,లాభాల్లో ఉన్న యల్ఐసిని ప్రైవేటీకరణం చెయ్యడం వ్యతిరేకస్తున్నాం. రైతులకు మద్దత్తు ధర ప్రకటించకపోవడం,రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేసే విద్యుత్ సవరణ బిల్లు,స్వామినాధన్ సిఫారసులు అమలు చెయ్యకపోవడం, ఉపాధి హామీ పథకాన్ని నీరుకార్చే చర్యలకు వ్యతిరేకంగా ఇపిఎఫ్ పెన్షనర్స్‌కు కనీస పెన్షన్ రూ.9,000 ఇవ్వాలని, కార్మికులు పనిగంటలు తగ్గించి ఉద్యోగ భద్రతా పెంచాలని కోరుతూ ఈ సమ్మె కు మద్దత్తు తెలియజేస్తున్నాము అని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో పాలగుల్ల రమణారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్, సత్యనారాయణరెడ్డి, సీపీస్ జిల్లా కన్వీనర్, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
12.02.26 గురువారం


## 14, 15 తేదీల పాకాల బీచ్ ఫెస్టివల్‌కు
# పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు



ఏర్పాట్లు పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

బీచ్ ఫెస్టివల్‌కు ట్రాఫిక్, భద్రత, సముద్ర స్నానాలపై ప్రత్యేక చర్యలు

బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని

పోలీసు శాఖ జారీ చేసిన నియమాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహించనున్న సింగరాయకొండ, పాకాల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభూతితో పాటు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. బీచ్ ఫెస్టివల్‌కు భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, సముద్ర తీర ప్రాంతం, పరిసర ప్రాంతాలు, వాహన పార్కింగ్ స్థలాలు, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు అన్నింటిలోనూ పటిష్టమైన భద్రతా



చర్యలు అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఫెస్టివల్ రోజుల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. బీచ్‌కు వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గాలు కేటాయించడంతో పాటు, రెండు చక్రాల, నాలుగు చక్రాల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేసి, పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ–ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీచ్‌కు వచ్చే మార్గంలో వాహనాలు ఆగిపోతే వెంటనే తొలగించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. సముద్రంలో స్నానం చేసే ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు, మెరైన్ సిబ్బంది, 50 మంది గజ ఈతగాళ్లను నియమించనున్నట్లు తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే సముద్ర స్నానాలకు అనుమతి ఇస్తామని చెప్పారు. ఎవరూ సముద్రంలో లోతుగా వెళ్లకుండా సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించనున్న కాంపిటేటివ్ గేమ్స్, వినోదాత్మక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు (తరువాయి 4లో...)

---

## బైకు పై మృతదేహం తరలింపు ఘటన పై మంత్రి పార్థసారథి ఆరా



బాపట్ల జిల్లా కలెక్టర్, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్‌తో మాట్లాడిన మంత్రి

అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)

బాపట్ల ఏరియా ఆసుపత్రి నుండి ఒక శవాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌కి ఫోన్ చేసి ఆరా తీశారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అంబులెన్సులు, అంబులెన్సుల కొరత, మహాప్రస్థానాలు తదితర అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. శవాన్ని బైకుపై తీసుకెళ్లేంత పరిస్థితి ఎందుకు వచ్చింది? అని కలెక్టర్ ను ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, చింతపాలెం గ్రామానికి చెందిన నక్క నాగేశ్వరరావు మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై తాను ఆరా తీశానని, ఆసుపత్రి సిబ్బందికి చెప్పకుండా సదరు వ్యక్తులు నాగేశ్వరరావు మృతదేహాన్ని తీసుకెళ్లిపోయారని బాపట్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది చెప్పారని కలెక్టర్ బదులిచ్చారు. అప్రమత్తంగా వ్యవహరించాలని. పేదవారికి ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని

4

## మహా శివరాత్రి పండుగ సందర్భంగా విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి

విద్యుత్ డిస్కంలకు ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 11)

రాబోయే మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలు , పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో ఏ విధమైన అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ డిస్కమ్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ఇంధన శాఖ మంత్రి బుధవారం డిస్కమ్‌ల సీఎండీలు ఎల్.శివ శంకర్, ఐ.పృథ్వీ తేజ్, పి.పుల్లారెడ్డి లతో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా సన్నద్ధతపై ఆయన సమీక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రధాన శివాలయాలు , ఇతర దేవాలయాలకు వెళ్లే అవకాశం ఉన్నందున, నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత అవసరం అని మంత్రి పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం కోసం, ధార్మిక కార్యక్రమాలు అంతరాయం లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పండుగ కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ విద్యుత్ అందించేలా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు 24/7 మెయింటెనెన్స్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. అనుకోని సమస్యలు తలెత్తకుండా ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు,

4

## ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మంచి వైద్యం అందాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మంచి వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బాపట్ల పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి మంచి ఆరోగ్యం, సంతోషంతో ఇంటికి తిరిగి వెళ్లాలని కలెక్టర్ చెప్పారు. వైద్యం కొరకు వచ్చే రోగులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. రోగులకు సంతృప్తి స్థాయిలో వైద్యం అందించాలని కలెక్టర్ చెప్పారు. ప్రాంతీయ వైద్యశాలలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య పరీక్షలు నిర్వహించే ప్రతి విభాగాన్ని ఆయన పరిశీలించారు. వైద్యం పొందుతున్న రోగులతో ఆయన మాట్లాడారు. వైద్య పరీక్షలకు వచ్చిన ప్రజలతోనూ ఆయన మాట్లాడారు. 100 పడకల ఆసుపత్రిలో 21 మంది వైద్యులు ఉండడం, ఓపి విభాగాలు, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు 350 నుంచి 450 మంది వైద్య పరీక్షలకు ప్రజలు వస్తుంటారని వైద్య అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఓ పి విభాగం, తదితరమైన దస్త్రాలను ఆయన పరిశీలించారు. వైద్యం కొరకు ఎంతమంది వస్తున్నారు, ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి, ఎలా వైద్యం అందిస్తున్నారంటూ ప్రతి డాక్టర్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలకు మంజూరైన యంత్రాలు, పరికరాలు, ఉపకరణాలు, తదితరమైన వస్తువులన్నీ వినియోగంలో ఉండాలని కలెక్టర్ పునరుద్ఘటించారు. వినియోగంలో లేని వస్తువులేవి వైద్యశాలలో ఉండరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన ఔషధాలు ముందస్తుగా నిల్వ చేసుకోవాలని, అందుబాటులో లేకుంటే అత్యవసరంగా కొనుగోలు చేయాలని సూచించారు. ఔషధాల కొరత లేకుండా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పుల విభాగం, ఈసీజీ, ఎక్స్ రే, స్కానింగ్ గదులు, రోగులకు గాయాలు కడిగే గదిలో ఔషధాలు, సౌకర్యాలు, ఎస్ ఎన్ సి యు లో శిశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ ఆసుపత్రిలోనే నెలకు 60 కాన్పులు జరుగుతుండగా, బ్లడ్ బ్యాంక్ లేకపోవడం ఏమిటన్నారు. నెలకు సగటున 100 యూనిట్ల రక్తం అవసరం కాగా, రక్త నిధి కేంద్రంలో రక్తం తక్కువగా ఉండడంపై ఆరా తీశారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. మార్చి చివరినాటికి బ్లడ్ బ్యాంక్ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎముకలు కీళ్ల పరీక్షల గది, ఇంజక్షన్ల గదులలో ఒక బెడ్ లేకుండా వైద్యం ఎలా అందిస్తారని వైద్యులను కలెక్టర్ నిలదీశారు. దివ్యాంగులు వచ్చినప్పుడు ఎలా పరీక్షలు చేస్తారు, ఇంజక్షన్లు ఎలా వేస్తారన్నారు. దంత పరీక్షల విభాగంలో యంత్రం పనిచేయక పోతే రోగులకు వైద్య పరీక్షలు ఎలా చేస్తారు, అధికారులు

4

## మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని శివాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు

ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

ఇతర శాఖల సమన్వయంతో పండగ కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

మహాశివరాత్రి పండుగ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ల సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులు మరియు ప్రజలకు ఎటువంటి భద్రతా లేదా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళిక రూపొందించి, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ గారు ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శనార్థం వస్తారు కావున తొక్కిసలాటకు గాని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, అసాంఘిక శక్తులకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ–ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంకేతికతను పూర్తిగా వినియోగించుకుంటూ డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులు పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ రోజున ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

పిఆర్‌సి కమిటీ ఏర్పాటు ఐఆర్ మంజూరు బకాయిలు చెల్లింపు సిపిఎస్ రద్దు తదితర ప్రభుత్వ మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, రాష్ట్ర సంఘం ఇచ్చి మూడు దశల పోరాటాలలో భాగంగా రెండవ దశ ఫిబ్రవరి 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్టీయు ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండల ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ పిగిలి కొండయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ కోటచారి, కె రాము ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## శివరాత్రి తిరుణాళ్లాకు సకలం సిద్ధం
## భారీ ఏర్పాట్లు చేస్తున్న అలయ కమిటీలు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 11)

కైలాశాధినేత అయిన ఆ మహా శివుడు బాలకోటేశ్వరుడు, రామకోటేశ్వరుడిగా కొలువైన దివ్య సన్నిది మన చిన్నాగంజాంలో బాలకోటేశ్వర దేవలయం(పాతకోండ), రామకోటేశ్వరదేవలయం (కోత్తకోండ) కోటయ్యగా భక్తులకు ప్రీతి పాత్రుడైన శివుడు చిన్నగంజాంలో కొలువై భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్నారు. ఈ ఆలయల వద్ద ప్రతి సంవత్సరం లాగే భక్తుల తాకిడికి అనుగుణంగా అలయ ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో నెల ముందు నుండే ఆలయ కమీటీలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ప్రారంభించి ఆలయలకు వెళ్లే రోడ్లు విస్తరించి డివైడర్స్ ఏర్పాటు చేసారు.

## ఘనంగా శ్రీ శివారం టీవీఎస్ షోరూం ప్రారంభం

ప్రారంభించిన గిద్దలూరు
మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 11)

పట్టణంలోని విశ్వనాధపురంలో నూతనంగా కంకణాల అనిరుథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శివరాం టీవీఎస్ షోరూంను బుధవారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన షాపులోని అన్ని వాహనాలను, ఇతర సౌకర్యాలను సందర్శించారు. వాహనాలు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్నా రాంబాబును నిర్వాహకులు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు షంషీర్ అలీబేగ్, కెవి రమణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జి శ్రీనివాసులు, కంభాలపాడు మాజీ సర్పంచ్ పులిగొర్ల శ్రీనివాసులు, మందలపు శ్రీనివాసరెడ్డి, షోరూం నిర్వాహకులు కంకణాల అనిరుథ్, షరాబు సత్యనారాయణ, షరాబు కృష్ణదీపు, షరాబు భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# 14, 15 తేదీల పాకాల బీచ్ ఫెస్టివల్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు



సురక్షితంగా జరిగేలా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల వేదికల వద్ద, ప్రేక్షకుల ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తారన్నారు. ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఎవరైనా ఉత్సాహంలో మితిమీరకుండా శృతిమించకుండా, నిర్ణయించిన పరిమితులను దాటకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సముద్రంలో ప్రమాదకరంగా ప్రవర్తించకూడదని, మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరించారు. పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని



సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, వాహనాలను అనుమతించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలపాలని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, ప్రజలందరూ పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బీచ్ ఫెస్టివల్‌ను సురక్షితంగా, ఆనందంగా, గుర్తుండిపోయే విధంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఫెస్టివల్ ప్రాంతమంతా సీసీటీవీ కెమెరాలు, డ్రోన్



కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు, అనుమానాస్పద కదలికలపై వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని చెప్పారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా 112, 100 నంబర్లకు గాని తెలియపరచాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, మెరైన్ సీఐ జి శివన్నారాయణ, సింగరాయకొండ ఎస్ఐ బి మహేంద్ర, టంగుటూరు ఎస్ఐ నాగమలేశ్వరరావు, జరుగుమల్లి ఎస్ఐ బి మహేంద్ర, సిబ్బంది ఉన్నారు.

## బైకు పై మృతదేహం తరలింపు ఘటన పై మంత్రి పార్థసారధి ఆరా

ప్రైవేటు వాహనం ఇచ్చేలోపే శవాన్ని తీసుకెళ్లిపోయారు సూపరింటెండెంట్

అనంతరం బాపట్ల జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెట్ డాక్టర్ కె సిద్ధార్థతో మంత్రి ఫోన్లో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఏంటి? అని అడగ్గా ఏరియా ఆసుపత్రిల్లో మహాప్రస్థానం సౌకర్యం లేదని, ఒకవేళ ఎవరికైనా సొంతంగా వాహనాల్లో తమకు సంబంధించిన వారి మృతదేహాలను తీసుకెళ్లే పరిస్థితి లేకపోయినా, ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బంది ఉన్నా, ఆసుపత్రి నుండి ప్రభుత్వ ఖర్చులతో ఒక ప్రైవేటు వాహనాన్ని ఇస్తున్నామని, దీని పై జిల్లా కలెక్టర్ నుండి సర్క్యులర్ కూడా ఉందని వివరించారు. సదరు ఘటనకు సంబంధించిన విషయంలో ఆసుపత్రి సిబ్బందికి తెలియకుండా నాగేశ్వరరావు మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లిపోయారని వివరించారు. అంతేగాకుండా నాగేశ్వరరావు ఇంటివద్దే గుండెపోటుతో చనిపోయారని, బాపట్ల ఏరియా ఆసుపత్రికి చనిపోయిన తర్వాత తీసుకొచ్చారని పేర్కొన్నారు. సొంత వాహనం మాట్లాడుకుని తీసుకెళతామని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బందికి చెప్పి, సిబ్బంది వేరొక ఎమర్జెన్సీ కేసును చూసే పనిలో ఉన్న సమయంలో ఈ విధంగా బైకుపై తీసుకెళ్లిపోయారని మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు తావులేకుండా మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, జాగ్రత్తపడాలని సూచించారు. తమ సొంత ఖర్చులతో ఎవరైనా తమ కుటుంబ సభ్యులు చనిపోతే తీసుకెళ్లలేని పరిస్థితులు ఉంటే, ఆసుపత్రి నుండి ప్రైవేటు వాహనాన్ని సత్వరమే కేటాయించి మృతదేహాన్ని ఇంటికి చేర్చాలని సూపరింటెండెంట్‌కు మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మంచి వైద్యం అందాలి



ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. చర్మవ్యాధులు, శాస్త్ర చికిత్స విభాగం, రక్త నమూనాల సేకరణ, ల్యాబ్ లో యంత్రాల నిర్వహణ, సురక్ష క్లినిక్ సేవలు, గర్భిణీల పరీక్ష గదులు, ఫిజియోథెరపీ విభాగంలో అందిస్తున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. కంటి వైద్య పరీక్షల విభాగంలో అందత్వ నివారణపై నెలకు 25 ఆపరేషన్లు జరుగుతుండగా, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. సదరం కేంద్రంలో వైద్య పరీక్షలు, ఐ సి టి సి కౌన్సిలింగ్ విభాగం, ఔషధాల పంపిణీ కేంద్రం, ఔషధాల ప్రధాన నిల్వ కేంద్రం, మార్చురీ గదులలో సౌకర్యాలను ఆయన పరిశీలించి, సేవలపై ఆరా తీశారు. రోగులకు పంపిణీ చేస్తున్న ఔషధాలు, వైద్యశాలలో సౌకర్యాలు, అందుబాటులో ఉన్న వనరులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక తనిఖీ విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆయన వెంట వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## మహా శివరాత్రి పండుగ సందర్భంగా విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి

విద్యుత్ పంపిణీ లైన్లపై ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణ పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని, ఫీల్డ్ అధికారులందరూ అలర్ట్‌గా ఉండి కచ్చితమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉండేలా చూడటం ప్రాధాన్యమైన, కాలపరిమితి కలిగిన పని అని, భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకునేలా ప్రతి డిస్కమ్ సక్రమంగా చర్యలు తీసుకోవాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్ట్






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 11)

మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులు గల ముఠాను మార్కాపురం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో మార్కాపురం సిఐ సుబ్బారావు, రూరల్ ఎస్ఐ వేమన మీడియా సమావేశం నిర్వహించి ముద్దాయిల వివరాలు వెల్లడించారు. ముద్దాయిలు నాలుగు ఇన్ ఫీల్డ్ వాహనాలను పలు ప్రాంతాలలో చోరీ చేసి వాటిని అమ్ముకునేందుకు కోమటివానికుంట వద్ద ముగ్గురు ముద్దాయిలు బుల్లెట్ వాహనం పై వెళ్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా చిల్ల చెట్లలో దాచి ఉంచిన మిగిలిన వాహనాలను చూపించగా వాహనాలను స్వాధీనం చేసుకుని ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ సుబ్బారావు తెలిపారు.

## మణికేశ్వరంలో శివరాత్రి ఏర్పాట్ల పై అధికారుల సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 11)

మహా శివరాత్రి ఉత్సవాలకు 'చినకాశీ'గా ప్రసిద్ధి చెందిన మణికేశ్వరం సిద్ధమవుతోంది. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు ఆదేశించారు. బుధవారం మణికేశ్వరంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ (ఎమ్మార్వో) శ్రీ చరణ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. సుబ్బారాజు మాట్లాడుతూ.. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన క్యూ లైన్లు, నిరంతర తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. భద్రత పరంగా ఎక్కడా లోటుపాట్లు లేకుండా పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వాసు, గ్రామ టిడిపి నేత షేక్ కరిముల్లా, ఆదినారాయణ, అంజయ్య, బలరామిరెడ్డి, పాంటింగ్, సిద్దయ్య, మౌలాలి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## క్లాప్ మిత్రలకు రిక్షాలు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 11)

మండలంలోని క్లాప్ మిత్రలకు బుధవారం రిక్షాలను తడి, పొడి చెత్త వేసుకునేందుకు డబ్బాలను 19 పంచాయితీలకు గౌరవ డివిజనల్ అభివృద్ధి అధికారి మార్కాపురం డివిజన బాలు నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ అభివృద్ధి అధికారి బాలునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం శానిటేషన్ పై చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా చేయదలుచుకున్నారు. క్లాప్ మిత్రాలు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని రాబోయే కాలంలో మీకు జీతభత్యాలు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చూస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి నాయకులు మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండారెడ్డి, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

కలెక్టర్, ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)
ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీల మేరకే ఫీజులు వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనివార్య పరిస్థితుల్లో రోగులు మృతి చెందిన సందర్భాల్లో మృతదేహాన్ని గౌరవప్రదంగా తరలించే బాధ్యత సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ ఆఫీసర్‌లదేనని స్పష్టం చేశారు. అంబులెన్స్ సేవల పేరుతో అదనపు రుసుములు వసూలు చేయడం లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను అంబులెన్స్ యజమానులు స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెంబర్ 1967, 7702806804ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డీసీహెచ్ డాక్టర్ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

**అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు..**

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్, ఎస్పీ హెచ్చరించారు. కచ్చితత్వం లేకుండా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం చట్టపరమైన నేరమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన అంశాలపై ఎలాంటి సమాచారం ప్రచారం చేసే ముందు సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన వివరణ తీసుకోవడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల్లో అపోహలు, గందరగోళం కలిగించే విధంగా పోస్టులు, సందేశాలు పంపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహాశివరాత్రికి సంగమేశ్వరంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 11)
మండలంలోని చెన్ను పాడు గ్రామ శివారులోని ప్రముఖ సంఘమేశ్వర స్వామి దేవాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ప్రాంగణం చుట్టూ పోలీసు వారు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు. దేవాలయ సమీపంలోని పాలేరు వాగులో నీరు ఎక్కువ లోతు ఉన్న కారణంగా లోతట్టు ప్రదేశాలను గుర్తించి ప్రదేశాలకు భక్తులు వెళ్లకుండా భారీ కేడ్లను ఏర్పాటులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, కొండపి సిఐ సోమశేఖర్, తాసిల్దార్ వి పుల్లారావు, ఎస్ఐ పి సత్యనారాయణ, ఆర్ఐ శివ, డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, సంగమేశ్వర దేవస్థానం ఈవో వీరయ్య చౌదరి, ఏఈ వీరాంజనేయులు, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు

# మొదటి ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 11)
కేంద్ర ప్రభుత్వం నిర్వహించే దేశవ్యాప్త స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో కనిగిరి పురపాలక సంఘం మొదటి ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. బుధవారం కనిగిరి పురపాలకసంఘ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారు నియమించిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ నాలెడ్జ్ పార్ట్నర్ వారు ఘన వ్యర్థాలపై సామర్థ్యాల పెంపుపై శానిటరీ సెక్రెటరీలు, మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి శ్రీధర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలకసంఘములో ఎంతో కీలకమైనదన్నారు. శిక్షణ పొందిన వారు తమ పరిధిలోని వార్డులలో తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను విభజించడం, ఇంటిలో ఉత్పత్తి అయ్యే తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయు పద్దతులపై అవగాహన కల్పించాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. సచివాలయ, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు ప్రతి ఇంటిని సందర్శించి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. పట్టణ ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములై ప్రథమ స్థానంలో వచ్చేలా సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ వెంకటేశ్వరరావు, దొరసాని, రేవతి శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవ, మెప్మా సిఓ రమణమ్మ, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు, మునిసిపల్, మెప్మా సిబ్బంది, పొదుపు గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన సిఐ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 11)
మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సి ఐ అన్వర్ భాషా, స్థానిక ఎస్ఐ జి సుబ్బారావు లు సందర్శించారు. రాబోవు మహాశివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకొని అక్కడ ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందికరంగా ఉండకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఆలయంలో ఉన్న అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చే భక్తులకు ట్రాఫిక్ వల్ల ఇబ్బంది పడకుండా చూసుకోవాలని డిపార్ట్మెంట్ వారికి హెచ్చరించారు. గుడికి ఇరువైపులా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్కే అన్వర్ భాష, స్థానిక ఎస్ఐ జి సుబ్బారావు, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





# ఆర్య వైశ్య ఆత్మీయ సమావేశం







(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం, ఫిబ్రవరి 11)
విశాఖ ప్రైవేట్ హోటల్‌లో అడ్డా గోవిందరాజు ఆధ్వర్యంలో బుధవారం ఆర్య వైశ్య ఆత్మీయ కలయిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రనానికి కర్నూల్ అర్బన్ డెవలప్ మెంట్ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్య వైశ్య సత్రంల సమూహ జనరల్ సెక్రటరీ ఇల్లూరు లక్ష్మయ్య, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లూరు రూప, స్థానిక వైశ్య సంఘం నాయకులు జగ్గారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఆర్య వైశ్య జర్నలిస్టులు సంక్షేమ సేవా సంఘం కో కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ గోగుల శ్రీనివాసరావు సభకి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ వాసవి మాత కీర్తిని కొనియాడారు. ఆర్య వైశ్యులు అంతా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో అధిక సంఖ్యలో ఆర్య వైశ్యులు పోటీలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, శ్రీహరి, బుజ్జి, మల్లికార్జున, నారాయణ మూర్తి, మహేష్, అనంత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఫ్రీజ్ అందజేత




(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఫిబ్రవరి 11)
వేసవి కాలంలో ముండ్లపాడు పాఠశాల విద్యార్థులకు చల్లని తాగునీరు అందించాలనే మంచి సంకల్పంతో గ్రామస్థులు చెప్పల్లి గురవయ్య, యలమందల శ్రీనివాసులు రూ.16,000 వెచ్చించి పాఠశాలకు ఫ్రీజ్ అందించడం మా పాఠశాలకు ఎంతో ఆనందకరమైన విషయంగా పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్రమానికి ప్రోత్సాహం అందించిన పాఠశాల చైర్మన్ తోట నారాయణ స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతో ఈ ఫ్రీజ్‌ను బుధవారం అధికారికంగా ప్రారంభించడం జరిగింది. విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా మీరు చేసిన ఈ సేవ ప్రశంసనీయమైనది. దాతలైన గురవయ్య, శ్రీనివాసులు, చైర్మన్ కి పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఇలాగే పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులందరూ తమ వంతు సహకారం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. చిన్న సహాయం అయినా మా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది. మన పాఠశాల అభివృద్ధి మన అందరి బాధ్యత అన్నారు. సహాయం చేయదలచిన వారు 9441996204 నంబర్‌ను సంప్రదించాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# బద్వేల్ అర్బన్ ఎస్ఐగా కొండారెడ్డి







(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 11)
బద్వేల్ అర్బన్ ఎస్ఐగా కొండారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బద్వేల్ అర్బన్ ఎస్ఐగా పనిచేస్తున్న హుస్సేన్ వేంపల్లికి బదిలీ కావడంతో పోరుమామిళ్ళ ఎస్ఐగా పనిచేస్తున్న కొండారెడ్డి బద్వేల్ అర్బన్ ఎస్ఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన కు పలువురు పోలీస్ సిబ్బంది పూలబుకేలు అందజేసిన సాదరంగా ఆహ్వానం పలికారు. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కొండారెడ్డి మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. మట్కా, గుట్కా జూదం, అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా ప్రత్యేక నిఘాతో చర్యలు చేపడతామన్నారు. అలాగే పట్టణంలో కూడా ట్రాఫిక్ సమస్య సంభవించకుండా ప్రజలకు, వాహనదారులకు మెరుగైన సేవలందించే విధంగా తమ బాధ్యతలు స్వీకరిస్తామన్నారు. ఇందుకు పోలీస్ సిబ్బంది ప్రజలు వాహనదారులు సహకారం అవసరమని కోరారు.

**మాజీ ఎమ్మెల్యే విజయమ్మను కలిసిన ఎస్ఐ కొండారెడ్డి**

బద్వేల్ అర్బన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కొండారెడ్డి బుధవారం సాయంత్రం బద్వేల్ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్చార్జ్ రితేస్ రెడ్డికి పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జ్ రితేష్‌రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. అర్బన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన కొండారెడ్డిని బుధవారం సాయంత్రం శివసాయి ఈవెంట్స్ అధినేత సాయి మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలమాలతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి వారికి అభినందనలు తెలిపారు.

## శింగరాయకొండ వద్ద ఎమర్జెన్సీ లాండింగ్ పై పున:పరిశీలించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ఢిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ సెక్రటరీ ఉమా శంకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిశారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితులలో విమానాల దిగుటకు శింగరాయకొండ వద్ద ఎమర్జెన్సీ లాండింగ్ గతంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం, సదరు ఎమర్జెన్సీ లాండింగ్‌నకు ఇరువైపుల మరికొంత భూమిని సేకరించుటకు కేంద్ర రోడ్డు రవాణ, హైవేస్ శాఖవారు చేసిన ప్రతిపాదనల పై అచ్చట స్థానిక నివాసులు, స్థలాలు, భూములు కలవారు దీనివలన వారి స్థానిక నివాసాలకు, వ్యవసాయ కార్యకలాపాలకు, రోజువారి పనులకు ఎన్నో ఇబ్బందులు, అంతరాయాలు కలుగునని, ఈ విషయం పై స్థానికంగా విస్తృత సంప్రదింపులు, అంచనా అవసరముందని, కావున సదరు విషయాన్ని తిరిగి పరిశీలించవలసినదిగా కోరారు. రామాయపట్నం-ఎన్‌హెచ్-544 (బెంగుళూరు - విజయవాడ ఎకనామిక్ కారిడార్) వయా చీమకుర్తి (65 కిమీ), ఎన్‌హెచ్-167 రామయపట్నం పోర్ట్ (15కిమీ) వరకు పొడగింపు, త్రోవగుంట- చదలావాడ గ్రామం వరకు ఎన్‌హెచ్ 216 బైపాస్ నందు 7.5 కిమీ మేర విద్యుద్ దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా సెక్రటరీ సానుకూలంగా స్పందించి సింగరాయకొండ ఈఎల్‌ఎఫ్‌కు ప్రత్యేక బృందాన్ని పంపిస్తానని, రామయపట్నం పోర్ట్ వరకు రోడ్డు, చదలావాడ గ్రామం వరకు లైట్లు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

## మన ఊరి బడిని కాపాడుకుందాం ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 11)

కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లినగరం నందు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షతన ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం, మన ఊరి బడిని కాపాడుకుందాం. అనే నినాదంతో యూటీఎఫ్ రాష్ట్ర శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఊరి బడిలో మన విద్యార్థులను చేర్చుకొని పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ శిక్షణ పొందిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఉచిత మధ్యాహ్నం భోజన వసతి, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు బుక్స్, ఉచిత యూనిఫాం, బూట్లు, బెల్టు మొదలైనవి అందిస్తూ, తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశా లలో వారి పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం పద్మజ, యూటిఎఫ్ సభ్యులు జనార్ధనరాజు, హరి కుమార్ చౌదరి, శివరాం చంద్రమోహన్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, అశ్వని తదితరులు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# త్రిపురాంతకేశ్వర స్వామి ఉత్సవాల ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఆదేశాలు









(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఫిబ్రవరి 11)

త్రిపురాంతకేశ్వర స్వామి మహాశివరాత్రి ఏర్పాట్లు యుద్ధ ప్రాతికపై పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. బస్సుల నిలుపు స్థలం, ఆలయ కొండమీద శుభ్రత, వంటి రోడ్డుమార్గా లను ఏర్పాట్లు పరి శీలించితగిన సూచ నలు చేశారు. రెండు రోజుల్లో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానుండగా 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం పరిసరాల ను పరిశీలించిన స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేశారు. దర్శనం లైన్లో ఖచ్చితంగా నియమా లు పాటించాల న్నారు. ప్రోటో కాల్ ఉన్నవారిని మాత్రమే వీఐపీలుగా గుర్తించాలని తెలిపారు. అన్ని శాఖల సిబ్బంది మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకుని త్రాగు నీరు, లైటింగ్, కుర్చీలు, వంటి ఏర్పాట్లను చేయాలన్నారు. ఎన్ఎస్పి కెనాన్ నుంచి అమ్మవారి గుడి వరకు సిబ్బందిని కేటా యించుకుని ఆదేశాలు ఇవ్వాలన్నారు. మెట్ల మార్గంలో దుమ్ము లేకుండా దశలవారీగా నీరు చల్లాలని, ఆర్అండ్‌బి అధికారులు రోడ్ల గుంతలను పూడ్చాలన్నారు. ఈ మహా శివరాత్రి ఏర్పాటుకు మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, ఒంగోలు డిపోల నుంచి 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు జేసీకి వివరించారు. పార్కింగ్, టాయిలెట్స్ పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. 14వ తేదీ నుంచి 16వ తేది వరకు ప్రతి రోజు 2 వేల మందికి భోజన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉద్యోగులందరూ ఐడి కార్డుతో హాజరు కావాలని, ఎన్ఎస్పి కెనాల్ స్నానాల దగ్గర పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డిఎస్పి యు నాగరాజు, డీఎంహెవో వాణిశ్రీ, ఎన్ఎస్పి డీఇఇ విజయలక్ష్మి, ఇతర అన్ని శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి కేటాయించిన బడ్జెట్ వంద శాతం ఖర్చు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)

వ్యవసాయ, అనుబంధ శాఖల కు సంబంధించి కేటాయించిన బడ్జెట్ వంద శాతం ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సంబంధిత శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై శాఖల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధశాఖలకు సంబంధించి కేటాయించిన బడ్జెట్‌ను వంద శాతం ఖర్చు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ ద్వారా ఏపిఎఫ్ఆర్ జరుగుతున్న సర్వే పూర్తి చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రైతులకు సకాలంలో అందుతాయని తెలిపారు. ఈ సర్వే గత సంవత్సరం జూన్ నుండి జిల్లా జరుగుతుందని ఇప్పటి వరకు జిల్లా లో 79 శాతం పూర్తి చేయడం, సిసిఆర్‌సి కార్డులు కూడా వెంటనే వంద శాతం పూర్తి చేయాలని వ్యవసాయ జెడిని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సబ్సిడీ పథకాల అమలు గ్రామ స్థాయిలో సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత రబీ, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల సరఫరా పరిస్థితిని సమీక్షించి, ఎటువంటి కొరతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి, ఆధునిక సాగు పద్ధతులు, సూక్ష్మ నీటిపారుదల విధానాలు, సేంద్రియ వ్యవసాయం పై ప్రోత్సాహం కల్పించాలని సూచించారు. పంటల బీమా నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతు లబ్ధి పొందేలా చూడాలని చెప్పారు. రైతు సేవ కేంద్రాల పనితీరును మెరుగుపరచి, రైతులకు ఒకే చోట అన్ని సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ ఏఎస్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, ఏడిఏ, అన్నపూర్ణ మార్క్ ఫెడ్ మేనేజర్ కారుణశ్రీ, మార్కెటింగ్ ఏడి రమేష్, ఉద్యానవనశాఖ అధికారి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 11)

చీమకుర్తి మండలం శ్రీ మోక్ష రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి పర్వదినం, కల్యాణోత్సవం ఏర్పాట్ల విషయమై బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం నందు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సదరు సమావేశము నందు మండల స్థాయి అధికారులు రామతీర్థం నందు గల వివిధ అన్నదాన సత్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాత్రి పర్వదినం రోజున వచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, వైద్య సదుపాయం, పారిశుధ్యం, నిరంతర విద్యుత్, రవాణా సౌకర్యం మొదలగు విషయాల గురించి చర్చించడం జరిగింది. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సత్వరంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల తహసీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, చీమకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి ప్రసాద్, ఎంపీడీఓ కే రాఘవేంద్ర, ఎండోమెంట్ ఈవో రజని కుమారి, బండ్లమూడి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శాంతిప్రియా, ఆర్ఎల్‌పురం గ్రామ రెవిన్యూ అధికారి మౌనిక, పంచాయతీ సెక్రటరీ నరేంద్ర, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ చక్రవర్తి, విద్యుత్, రవాణా శాఖ, వివిధ అన్నదాన సత్రాల ప్రతినిధులు ముప్పూరి హనుమంతరావు, ముప్పూరి చలమయ్య, రావిపాటి సుబ్బారావు, గంగిరెడ్డి ఓబులరెడ్డి, పొదిలి రాములు, వై రామాంజనేయులు, బ్రహ్మయ్య, వీరబ్రహ్మం, వెంకటరావు, బత్తుల కొండలరావు, బత్తుల రోశయ్య, గాన మురళి, ముత్యాల ప్రసాద్, బీరాల శ్రీనివాసరావు, తాతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే పథకాల లబ్ధి

### వ్యవసాయ అధికారి కె నీరజ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 11)

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని వీరభద్రపురం, మొగుళ్ళపల్లి గ్రామ రైతు సేవ కేంద్రంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందించే పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే నీరజ రైతులకు సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకం పొందిన ప్రతి రైతు వివరాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్ ,అన్నదాత సుఖీభవ ,పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీ పంటల భీమా తో పాటు పంట ఉత్పత్తుల విక్రయాలు, బ్యాంకు నుంచి వ్యవసాయ ఋణాలు పొందడానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ సంఖ్య ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. యర్రగొండపాలెం మండల పరిధిలో 2672 మంది రైతులు ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన వారు ఉన్నారు.రైతు సేవ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ గ్రామ సహాయకులు చేస్తున్నారు. ఆధార్ నెంబరు పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు ఆధార్ తో అనుసంధానం ఇచ్చిన ఫోన్ వివరాలు వ్యవసాయ శాఖ సహాయకులు కు అంద చేస్తే వారు నమోదు చేస్తారు. ఆ తర్వాత రైతుల ఫోన్ కు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది .ఈ సంఖ్యతో మీ సేవా కేంద్రాలలో స్మార్ట్ కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ రిజిస్ట్రేషన్ ను రైతులు కూడా స్వయంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దీనికి రైతులు మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకుని స్వయంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామా వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ నివారణకు బ్లూ కోట్స్, పెట్రోలింగ్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 11)

కనిగిరి పట్టణంలో ఈవ్ టీజింగ్ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. ఇటీవల జరిగిన ఘటనపై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని డీఎస్పీ హెచ్చరించారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల సమీపంలో బ్లూ కోట్స్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళల భద్రతకు పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఏవైనా వేధింపుల ఘటనలు గమనించినా లేదా ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి







(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఫిబ్రవరి 11)

మండలంలోని మేదరమెట్ల గ్రామంలో బిసి కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఇండేల లక్ష్మీరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీ నుండి పిల్లలకి పాలు ఇవ్వటం లేదని రెండు రోజులు నుండి కోడి గుడ్లు ఇవ్వటం లేదని ఆయన గుర్తించారు . ఈ విషయం పై అంగన్వాడీ టీచర్ అనురాధని నిలదీయగా ఇంకా స్టాక్ రాలేదని చెప్పారు. టైమ్ టు టైం స్టాక్ తెప్పించి ఇవ్వటం మీ బాధ్యత అని చెప్పారు. మెనూ కూడా అమలు చేయలేదని, ఈ విషయం పై సూపర్ వైజర్ అరుణ దేవిని ప్రశ్నించగా ఆమె కూడా సరైన సమాధానం చెప్పలేదు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బాలింతల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తుంటే మీరు నిర్లక్ష్యం చేయటం మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులకు మీరు తూట్లు పొడవొద్దన్నారు. నిర్లక్ష్యం వహించిన సూపర్ వైజర్ అరుణా దేవి, టీచర్ అనురాధ లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సిడిపిఓ ఎలిజబెత్ రాణి ని ఆయన ఆదేశించారు.



రేషన్ షాపు తనిఖీ

మేదరమెట్లలో రేషన్ షాపును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా షాపు నిర్వహించాలన్నారు. ఎటువంటి అవకతవలకి పాల్పడకూడదని ఆయన దిశానిర్దేశం చేశారు. షాపులో రేషన్ బియ్యంతో పాటు వాటర్ బబుల్స్ , ఇతర వస్తువులు ఉండటం గమనించి ఇలాంటి ఇక్కడ పెట్టకూడదని వెంటనే తీసేసి తనకి ఫోటో పెట్టాలన్నారు.

బొడ్డువానిపల్లిలో....

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. స్వయంగా విద్యార్థులకి భోజనం వడ్డించి ఆయన కూడా రుచి చూసి బాగుందని కితాబిచ్చారు. ఇలానే మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆయన చెప్పారు. అనంతర అదే ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. కోడి గుడ్లు స్టాక్ ఎక్కువ ఉండటం గమనించారు. ఒక సెంటర్‌లో 93 గుడ్లు ఎక్కువగా ఉండటం, రెండవ కేంద్రంలో 30 గుడ్లు జనవరి నెలవి ఉండటం పై ఆయన ఈ విషయం పై వారిని అడగగా సమాధానం చెప్పలేదని ఇద్దరు టీచర్లకు, సూపర్ వైజర్‌కి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సిడిపిఓని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయన వెంట డిఎస్‌ఓ పద్మశ్రీ, డిఎం సివిల్ సప్లైస్ అధికారి వరలక్ష్మి, సమగ్ర శిక్ష జిల్లా బాలిక సంరక్షణ అధికారి హేమలత, ఫుడ్ సేఫ్టీ అధికారి మహమ్మద్ సంశీర్ ఖాన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి ఉచిత వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 11)

వైద్య రంగంలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వైద్య ప్రదాయినిగా పేరుగాంచిన కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారిచే పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ఆదేశాలతో చింతగుంపల గ్రామ సర్పంచ్ యార్లగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో చిన్నగంజాం మండలం చింతగుంపల గ్రామంలో ఎన్టీఆర్ బొమ్మ వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు 240 మంది పెషంట్లు పాల్గొనగా వారికి డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాట్రిక్స్ ప్రేమ్ కుమార్ అద్వర్యంలో కంటికి సంబంధించిన ఉచిత పరీక్షలు, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి గుండె కిడ్నీ పేషెంట్లకు తగు జాగ్రత్తలు చెప్పి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో నూతనంగా క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించి క్యాన్సర్ వ్యాధికి కూడా చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. శిబిరం నందు రోగనిద్దారణ జరిగిన 55 మంది పేషెంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఈసిహెచ్ఎస్, రైల్వే, ఎఫ్‌సిఐ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. వీరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని తెలియాజేసారు. ఈ క్యాంప్ నందు డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాట్రిక్స్ ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాలలో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 11)

మండలంలోని కుంచెపల్లి, దాసలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ రబి 2025-26లో సాగులో ఉన్న ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలిపి వెంటనే ఈ పంట నమోదు ప్రక్రియలోకి తీసుకొని రావాలని వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు, సోషల్ ఫారెస్ట్ అయిన సుభాబుల్, జామాయులను ఈ పంట నమోదు తప్పనిసరి నమోదు చేయాలని, ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు, రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ పంట చేయించు కోకపోతే పండిన పంటను మద్దతు ధరకి అమ్ముకోవాల్సినపుడు కూడా సమస్యలు వస్తాయని అలా జరగకుండా చూసుకోవాలని ఆయన రైతులను కోరారు. రైతులు వారి స్మార్ట్ ఫోన్ లోనే ప్లే స్టోర్ ద్వారా వూబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ అనే యాప్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా డ్రోన్స్‌ను బుకింగ్ చేసుకొని అద్దె ప్రాథపదికన ఉపయోగించవచ్చన్నారు. దీని ద్వారా రైతులు వారి ప్రాంతంలోనే అద్దెకు డ్రోన్‌ను సేవలు సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ యాప్‌లో డ్రోన్స్ ఎవరో అందించేవారు వారి పేర్లు నమోదు చేపడతాయన్నారు. తద్వారా రైతులు సులభంగా డ్రోన్స్ పై వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం గ్రామ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రే పోర్టల్ లో రైతులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించిన ఎటువంటి రాయితులు గాని లేదా పథకాలు గాని పొందాలంటే కచ్చితంగా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రే పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని యూనిక్ ఐడి నెంబర్ పొందాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ ప్రాంతీయ మండలాల సమావేశం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 11)

గిద్దలూరు యూటీఎఫ్ ప్రాంతీయ మండలాల సమావేశాన్ని గిద్దలూరు డివిజన్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా గౌరవాధ్యక్షులు ఐవి రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఖాజా రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి ఓవీ వీరారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ పి. రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి వి.మాధవి దేవి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవులరాజు, రాచర్ల, కామరోలు, గిద్దలూరు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రఘురాం, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, గిద్దలూరు మండల గౌరవ అధ్యక్షులు ఈ రమణారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, జయచంద్రారెడ్డి, మండల కమిటీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు ఖాజా మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తమ పరిధిలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ నియామకం, 29 శాతం ఐ.ఆర్ ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని తీర్మానించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఊరి బడిని కాపాడుకుందాం అనే కార్యక్రమం ప్రతి ఉపాధ్యాయుడు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాద్యాయుడు తమ పరిధిలోని పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. జిల్లా నాయకత్వం ఊరి బడిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం ఊరు బడిని కాపాడుకుందాం అనే గోడ పత్రిక ఆవిష్కరించారు.



# భవన నిర్మాణాలకు అనుమతుల జారీలో జాప్యం జరగరాదు

జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో జరిగే భవన నిర్మాణాలకు అనుమతుల జారీలో జాప్యం ఉండరాదని జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనాకుమారి స్పష్టం చేశారు. ఈ సంస్థకు



వైస్ చైర్మన్‌గా ఉన్న ఆమె బుధవారం సిబ్బందితో ప్రకాశం భవనంలో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్రస్తుతం అమలవుతున్న ఎల్ఆర్ఎస్, బిపిఎస్, ఏపీ డిపిఎంఎస్, ఇంజనీరింగ్ విభాగం, గ్రామ పంచాయతీలోని భవన నిర్మాణాలకు ఇచ్చే అనుమతుల్లో పురోగతి పై ఆరా తీశారు.

# సాంఘీక సంక్షేమశాఖ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం అందించాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండేల లక్ష్మీరెడ్డి చెప్పారు. బుధవారం ఒంగోలు, కొత్తపట్నం ప్రాంతాలలో కెజిబివి, సాంఘీక సంక్షేమ శాఖ బాలురు, బాలికల వసతి గృహాలు, బిసి సంక్షేమ శాఖ వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించారు. కొన్ని చోట్ల రైస్ గంజి వంచటం గమనించి, గంజి వంచటం వల్ల పిల్లలకి అందే పోషకాలు బయటకి పోతాయని ఇంకోసారి ఇలా చెయ్యొద్దని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ తప్పక అమలుచేయాలన్నారు. ప్రభుత్వం మీకోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తుందని మీరు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పర్యటనలో ఆయన వెంట డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, సమగ్రశిక్ష బాలికా సంరక్షణ అధికారి హేమలత, డిఎస్‌ఓ పద్మశ్రీ, బిసి వెల్ఫేర్ అధికారి నిర్మలా జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన జెసి కల్పనాకుమారి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామంలోని సర్వే నెంబర్ 15లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి బుధవారం పరిశీలించారు. ఈ గ్రామంలో ముస్లింలకు స్మశాన భూమిని కేటాయించే విషయం పై ఆమె పర్యటించారు. ఇక్కడ ముస్లింలకు స్మశాన స్థలం కేటాయించడం కోసం స్థలాన్ని అన్వేషించేందుకు జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఈఈ, సర్వే శాఖ సహాయ సంచాలకులు, ఇరిగేషన్ ఎస్ఈలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఈ గ్రామంలో పర్యటించారు. ఆమె వెంట సంబంధిత ఉన్నతాధికారులు ఉన్నారు.

## పండిట్ దీన్ దయాళ్

### ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఫిబ్రవరి 11)

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా బద్వేలు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ధార్మిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ భారతీయ జనసంఘ్ స్థాపక నేతగా దేశ రాజకీయాలలో విశిష్ట స్థానం సంపాదించారని పేర్కొన్నారు. సమగ్ర మానవతావాద సిద్ధాంతంతో దేశానికి మార్గదర్శకత్వం వహించిన మహానేతగా ఆయన ఎన్నో తరాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన ముందుచూపు, సిద్ధాంతాల ఫలితంగానే నేడు భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండిత్ దీన్ దయాళ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## పోషకాహారం తీసుకుంటే కంటి చూపు మెరుగవుతుంది



(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఫిబ్రవరి 11)

బద్వేలు పట్టణంలోని బాలుర హైస్కూల్‌లో బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటి వైద్య అధికారి డాక్టర్ హుస్సేనయ్య మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా కంటి చూపు మెరుగుపడుతుందని తెలిపారు. విద్యార్థులు రోజూ ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. బయట దొరికే జంక్ ఫుడ్, పానీపూరి వంటి పదార్థాలను పూర్తిగా నివారించాలన్నారు. విద్యార్థి దశలోనే కంటి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యమని చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాలుర హైస్కూల్ హెడ్ మాస్టర్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఇన్‌చార్జ్ హెడ్ మాస్టర్ అరిగి రామయ్య, వైద్య సిబ్బంది సుధా మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సుమారు 80 మంది విద్యార్థి, విద్యార్థినులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు.

# నిరుపేద నక్కా నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)

గుండెపోటుతో మృతి చెందిన కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాళ్లచెరువు సమీపంలో నివాసం ఉంటున్న నిరుపేద నక్కా నాగేశ్వరరావు కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరామర్శించారు. రాళ్లచెరువు సమీపంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న ఎస్టీ యానాది కుటుంబాల నివాస ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు. నాగేశ్వరరావు మృతితో రోదిస్తున్న ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ కుటుంబంతో కొంత సమయం గడిపారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగిలిన నాలుగు కుటుంబాలకు కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పంట కాల్వలో చేపలు వేట, పొలాలలో ఎలుకలు పట్టి జీవనం సాగించే నాగేశ్వరరావుకు రోజుకు రూ.300 ల నుంచి రూ.400లు సంపాదించే వాడని కుటుంబ సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాల్వ గట్టు సమీపంలోనే గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నట్లు వివరించారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం చేయగా, కుమారుడు నాగేంద్రబాబు డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడని ఆయనకు చెప్పారు. గుండె పోటు రావడంతో మృతి చెందడం, వైద్యం కొరకు ఆసుపత్రికి, పేదరికంతో ద్విచక్ర వాహనంపై తరలింపుపై ఆయన ఆరా తీశారు. ఏ సమస్య వచ్చినా, ఇబ్బంది వచ్చినా,... నేను మీకు ఉన్నాను... నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చు, ఫిర్యాదు చేయవచ్చని ఆయన కోరారు. మృతి చెందిన నాగేశ్వరరావు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సదరు కుటుంబ సభ్యులకు అందజేశారు. వితంతు పింఛన్ మంజూరు చేస్తామని తెలిపారు. ఆ కుటుంబాలకు నివాస స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ పి గ్లోరియా, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, తహసిల్దార్ శ్రీదేవి, తదితరులు ఉన్నారు.

## ఆగని రగడ

## సర్వే నెంబర్ 186/1లో ఆగని ఉద్రిక్త పరిస్థితి

### ఈ స్థలం మాది అంటే మాది అంటూ గొడవలు

### ఏదీ తేల్చకుండా చోద్యం చూస్తున్న అధికారులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

మండలంలోని ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెంబర్ 186/1లో భూ రగడ కొనసాగుతోంది. ఆ స్థలం మాది అంటూ పరిష్కారంగా ఇరు వర్గాలు గొడవలకు దిగుతున్నాయి. వారం రోజులు క్రితం ఈ స్థలం మాది అంటూ కొందరు అక్కడ గుడిసెలు వేసి నివాసముంటున్న వారి గుడిసెలను కూల్చివేశారు. అప్పటి నుంచి అ







ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఒక వర్గం ప్రెస్ మీట్ లు పెట్టి తమ వాదన వినిపిస్తుండగా, మరో వర్గం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తూ అధికారులకు అర్జీలు ఇస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఇరువర్గాలు పరస్పరంగా కోరుకుంటున్నారు. ఒక వర్గం మాట్లాడుతూ 34 ప్లాట్లను కబ్జా చేశారు. ప్లాట్లు యజమానులు అని చెప్పుకుంటున్నారు. తాము కష్టపడి సంపాదించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న 34 ప్లాట్లను కొందరు కబ్జా చేశారు. మమ్మల్ని భూమిలోకి రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారు. పట్టా కాగితాలు చూపించమంటే చూపించటం లేదు. వారు చూపిస్తున్న కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఈ భూమికి సంబంధించింది కాదు. కాలువ అవతల ఉన్న భూమికి సంబంధించింది. వెంటనే అధికారులు, పోలీసులు కలుగజేసుకొని మాకు న్యాయం చేయాలని వారన్నారు. మరొక వర్గం మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా నివాసముంటున్నాం. గత 15 సంవత్సరాలుగా ఈ స్థలంలో తాము నివాసం ఉంటున్నామని, 2016లో కోర్టు ఈ స్థలం పై తమకు అనుకూలంగా పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. అయితే కొందరు తమ పై రౌడీ మూకతో నిత్యం దాడులు చేస్తూ, తమ ఇళ్ల ను కూల్చివేశారు. దౌర్జన్య దారులు తమ వద్ద ఉన్న లింకు డాక్యుమెంట్లు చూపమంటే చూపటం లేదన్నారు. కోర్టుకు రమ్మంటే రావడం లేదన్నారు. దౌర్జన్యం ద్వారానే మమ్మల్ని తరిమివేయాలని చూస్తున్నారు. అధికారులు మాకు న్యాయం చేయాలి వారు అన్నారు. బుధవారం మధ్యాహ్నం స్టలంలో ఇరువురు గొడవకు దిగారు.

## కారును ఢీకొన్న మరో కారు

## తప్పిన ప్రమాదం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ఒంగోలు బాలకృష్ణ హాల్ సమీపంలో సాయంత్రం కలెక్టరేట్ వైపు నుంచి వస్తున్న కారుకి పంక్చర్ కావడంతో కారుని సైడ్ ఆపుకోగా అదే రూట్‌లో వస్తున్న మరొక కారు ఢీకొనడంతో పక్కనే ఉన్న టిఫిన్ షాపులోకి దూసుకొల్లింది. అయితే అక్కడ ఒక పెద్దాయన మొక్కజొన్న కండెలు అమ్ముకుంటూ ఉన్నాడు. ఆ బస్తాలు అడ్డు పడడంతో ఆయనకి ప్రమాదం తప్పింది. ఢీ కొట్టిన వాహనం ఆగకుండా వెళ్ళిపోవడం జరిగింది. కారులో ఉన్న వ్యక్తికి గాయాలవడంతో రిమ్స్‌కు తరలించారు.





## జాతీయ సార్వత్రిక సమ్మెకు అఖిలభారత

### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఏఐఎస్జీఎఫ్ మద్దతు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 11)

భారతదేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఏఐఎస్జీఎఫ్ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఏపీఎన్జీ జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం మేరకు సమ్మెకు సందీప్ సంఘీభావంగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించబడింది. దీనిలో భాగంగా క్రింద డిమాండ్ల సాధనలో భాగంగా కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. నూతన కార్మిక చట్టాల రద్దు, వేతన సవరణ, తక్షణాములు పిఎఫ్, ఆర్డీఏ చట్టం రద్దు, పెండింగ్ బకాయిలు చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, పెన్షనర్లకు అదనంగా క్వాంటం అమలు అండ్ సొసైటీలకు 67 ఏళ్ల పదవీ విరమణ సిపిఎస్ ఉద్యోగులకు మెమో 57 అమలు, ఫిబ్రవరి 12 2026న మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పొదిలి తహసిల్దార్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులతో సంఘీభావ ప్రదర్శన నిర్వహించాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పొదిలి శాఖ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జేఏసీ నాయకులను పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ సంఘీభావ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే శరత్ బాబు, ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి ఆదేశానుసారం పొదిలి తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే సందాని భాషా ఒక ప్రకటనలో తెలిపారు.

## డేటా ఎంట్రీ పరీక్ష వాయిదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో నియామకం కోసం ఈ నెల 15వ తేదీ రెగ్యులర్ పద్ధతిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం కోసం ఒంగోలు పట్టణం లోని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో నిర్వహించవలసిన పరీక్ష వాయిదా వేయబడిందన్నారు. తదుపరి ఆదేశాలు వచ్చిన తర్వాత తేదీని నిర్ణయించి తెలియజేస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి టి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. మిగిలిన నియామక పరీక్షలు యధావిధిగా ఫిబ్రవరి 15వ తేదీన నిర్వహించబడతాయని ఈ విషయాన్ని అభ్యర్థులందరూ గమనించగలరని తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com